
KOCHERLA VR

# మేలుకొన్న మానవత్వం

ఆనందరావు వయసు సుమారు ఇరవై ఎనిమిది సంవత్సరాలు. బ్రహ్మచారి. కాదు... కాదు... పెళ్లికానివాడు అనాలి. ఎందుకంటే నాలుగేళ్లక్రితమే తన బ్రహ్మచర్యాన్ని మంట కలిపేశాడు.

ఆనందరావుకి అందం వుంది, డబ్బుంది. డబ్బున్నవాడు కనుక తద్వారా సంక్రమించే జల్సాతనం వల్ల అనేక వోణీలూ, చీరలూ, మట్టెలు, మంగళ సూత్రాలతో శారీరక సంబంధం వుంది.

స్నేహితులు ఎవరయినా అతగాడి మంచి కోరి "ఎందుగ్గురూ ఈ తిరుగుళ్ళు? నిక్షేపంలా ఓ కుందనపు బొమ్మని పెళ్లాడక?" అంటే, వెంటనే "అసలు నీకు ఆనందరావు అన్న మాటకి అర్థం తెలుసా? ఆనందం రావాలి! ఆనందం కావాలి! అని!!" అంటూ నిర్వచనం చెప్తాడు.

గదిలో కూర్చుని, పుస్తకం చదువుతూ సిగరెట్ చివరి దమ్ములాగి, యాష్ట్రేలో కుక్కుతున్న ఆనందరావు "బాబుగారూ!" అని పిలిచిన పనిమనిషి నరసమ్మ పిలుపుతో తలెత్తి అటువైపు చూశాడు.

"బాబుగారూ! రేపట్నుంచి పనికిరాను. ఇజేనగరంలో నా మనుమడు గవర్మెంటు ఆఫీసులో పని చేత్తన్నాడు. నన్ను తీసుకుపోయేందుకు సందాలకాడ వచ్చాడు బాబూ!" అంది హోటల్ నుంచి తెచ్చిన కేరియర్ టేబుల్ మీద పెడుతూ!

అంతలోనే "తమరికి పనిచేసేందుకు ఇంకో మడిసిని సూసినాను బాబూ! పేరు రత్తి. రేపు పొద్దుగాల్నించి పనిలోకొత్తాది. నాకు శలవియ్యండి బాబూ!" అంది నరసమ్మ మళ్లీ తనే.

వెంటనే ఆనందరావు లేచి, బీరువా తెరిచి, నరసమ్మకు జీతం ఇస్తూ మరో యాభై రూపాయలు బహుమతిగా ఇచ్చాడు. నరసమ్మ వెళ్లిపోయింది అరవై ఏళ్ళ ముడతలు పడ్డ ముఖం నిండా ఆనందం పులుముకుని.

ఆనందరావు మరో సిగరెట్ వెలిగించి, తనకి హోటల్ నుంచి కేరియర్ తెచ్చే బాధ్యత మరొకరికి అప్పగించి వెళ్లినందుకు నరసమ్మని మనసులోనే అభినందిస్తూ... ఆలోచనలో పడ్డాడు.

* * *

ఉదయం ఆరుగంటలయింది. కాలింగ్ బెల్ మ్రోగడంతో ఆనందరావు మంచం మీద నుంచి బద్ధకంగా లేచి వెళ్ళి తలుపు తీసాడు.

ఎదురుగా రత్తి!

మంచి ఒడ్డూ, పొడుగూ కలిగిన మనిషి. వయసు ఇరవై సంవత్సరాలుంటాయి. కొప్పు చుట్టుకుని నందివర్ధనం పువ్వుల దండ కొప్పు

సూరంపూడి విశ్వం

లో ముడుచుకుంది. రంగు నలుపయినా కళ గల ముఖం. రవిక తొడుక్కోలేదు. అది వాళ్ల సాంప్రదాయం కాబోలు! చీరని గోచీలా బిగించి కట్టింది. నుదుట రూపాయి కాసంత కుంకుమ బొట్టు. మొదటి నుంచీ రవిక తొడిగే అలవాటు లేనందున కాబోలు 'వక్షసంపద' ఏపుగా పెరిగింది.

"దండాలు బాబూ! నా పేరు రత్తి. నరసమ్మత్త పంపినాది!" అంది రెండు చేతులూ జోడిస్తూ.

అప్పటివరకూ దివినుండి భువికి దిగిన దేవతని చూసినట్టు చూస్తున్న ఆనందరావు ఆమె చేతులకున్న మట్టిగాజుల గలగల శబ్దానికి తేరుకుని, పక్కకి జరిగాడు. రత్తి లోపలికి వెళ్లింది.

మొహం కడుక్కునేటప్పుడూ, కాఫీ త్రాగుతున్నప్పుడూ, స్నానం చేస్తున్నప్పుడూ ఇలాగ కనీసం పాతిక, ముప్ఫైసార్లయినా జ్ఞాపకం చేసుకున్నాడు నరసమ్మని ఆనందరావు రత్తిని తన పనులకుగాను కుదిర్చినందుకు. ఆ క్షణంలో నరసమ్మ కనుక ఎదురుగా వుంటే, ఆనందరావు నూటపదహార్లు బహుమతిగా ఇచ్చేవాడు కూడా!

* * *

అప్పటికి రత్తి పనిలో చేరి నాలుగు రోజులయింది. ఉదయం, సాయంత్రం మానకుండా పనిలోకి వస్తూనే వుంది. రత్తి చకచకా యంత్రంలా పని చేసుకుపోయేది. ఆనందరావు రత్తి అందాల్ని కన్నార్పకుండా ఆస్వాదిస్తూనే వున్నాడు.

తను సరదాగా కవ్వింపుగా పలకరించినా ముక్తసరిగా సమాధానం ఇస్తూ తనపని తను చేసుకుపోతున్న రత్తిని చూస్తూ, "ఏమైనా సరే! ఈమెను అనుభవించాలి!" అన్న నిర్ణయానికి వచ్చాడు ఆనందరావు. యథాప్రకారం ఆ రోజు సాయంత్రం రత్తి తన పని ముగించుకుని, చీకటి పడుతూండగా కారియర్ ఇచ్చేసి వెళ్లిపోయింది గుడిసెకు.

* * *


అక్కడక్కడా లేచిపోయిన తాటాకులతో వున్న గుడిసెలోకి అడుగుపెట్టింది రత్తి. వస్తూనే నులకమంచం మీద పడుకుని మూలుగుతున్న అయిదేళ్ల కొడుకు అసిరిగాడి నుదుటి మీద చేయివేసింది. నిప్పులకుంపటిలా వుంది!

అప్పటిదాకా అసిరిగాడి వద్ద కాపలావున్న పక్క గుడిసె రాములమ్మ లేచి వెళ్లిపోయింది. మంచం పక్కనే నేలమీద కూర్చుని ఆలోచిస్తోంది రత్తి.

నాలుగు రోజులక్రితం అసిరిగాడికి జ్వరం వచ్చింది. మామూలు జ్వరమే అని సరిపెట్టుకున్నారు రత్తి, ఆమె మొగుడు రాజయ్య. జ్వరం తగ్గుముఖం పట్టలేదు సరికదా మరింత తీవ్ర రూపం దాల్చింది.

ఆ రోజు ఉదయం రాజయ్య తనరిక్షాలో రత్తిని, కొడుకునీ తీసుకుని పెద్ద డాక్టరు దగ్గరికి వెళ్లాడు. ఆ డాక్టరు ఇప్పటికే రోగం ముదిరిపోయిందని కేకలేసి, తన వద్దవున్న ఒక ఇంజక్షన్ ఇచ్చాడు. మందుల చీటీ రాసిచ్చి, ఆ మందులు తెచ్చుకోమన్నాడు. ఈ రాత్రికి ఆ ఇంజక్షన్ చేయకపోతే మనిషి బతకడం కష్టం అని హెచ్చరించాడు.

తిరిగివస్తూ దారిలో మందుల షాపువద్ద రిక్షా ఆపి, ఆ మందుల ఖరీదు ఎనభైరూపాయలని తెల్సుకున్నాడు రాజయ్య. ఏ పూటా నోట్లోకి అయిదు వేళ్లూ సరిగా పోని ఆ బడుగు




జీవులకు నోట్లు ఎక్కడినుండి వస్తాయి?

అయినా రత్తికి, అసిరిగాడికీ ధైర్యం చెప్పి ఎంత రాత్రి అయినా మందులు తీసుకొత్తా! భయం లేదు! అని, "మాఁవా! కూడు తినిపో!" అన్న రత్తి మాటను కూడా లెక్కచేయకుండా, విసిరిన బల్లెంలా గుడిసెలోంచి రిక్షా వద్దకు వచ్చాడు రాజయ్య!

రాజయ్య పట్టుదలగా రిక్షా తొక్కుతున్నాడు. బేరం అడగటంకాదు పాసింజరుని బేరం అడగ నిచ్చే అవకాశం ఇవ్వకుండా ఎంతకయినా సరే! ఒప్పుకుంటున్నాడు. రోడ్డుమీద రిక్షా చక్రాల్లా ఆలోచనలూ వేగంగా తిరుగుతున్నాయి!

కడుపులో ఆకలి వేసిన బ్రేకుకి అసంకల్పిత చర్యగా, రిక్షాకి సామలమ్మ హోటల్ దగ్గర బ్రేకు పడింది. హేండిల్ వద్దనున్న నైలాన్ తాడుని ముందుకు లాగి, రిక్షా మెడకురిబిగించి, లోప లికి వెళ్లి చెక్కబల్ల మీద కూర్చున్నాడు రాజయ్య.

సింగిల్ టీ ఆర్డరిచ్చి, బొడ్లోంచి చిక్కం సంచీ తీసి, సంపాదన లెక్క చూశాడు... యాభై రూపాయల పైన చిల్లర! టీ డబ్బులు ప్రక్కకు పెట్టి, మళ్లీ చిక్కం సంచీని బొడ్లో దోపుకు న్నాడు.

టీ త్రాగుతూ అప్రయత్నంగా ఎదురుగా తడికకు అంటించిన సినిమా వాల్‌పోస్టర్ వైపు చూశాడు రాజయ్య.

ఆ పోస్టరులో నర్తకి పహిల్వానులా వుంది. గోచీ బిగించి, ముష్టియుద్ధానికి వస్తావా? అన్న ట్టు చూస్తోంది. రాజయ్య ఆలోచనలు ఆ నర్తకి గురించి కాదు... ఆవిడకి గోచీవున్నా వూడిపో యినా కూడా పట్టించుకునే స్థితిలో లేడు. రాత్రికల్లా మిగిలిన డబ్బు ఎలా సంపాదించా లన్నదే వాడి తపన. అయిన వాళ్లనీ స్నేహితుల నీ అడిగి చూసాడు మొదట్లోనే! లాభం లేక పోయింది.

అప్పటికి సమయం రాత్రి తొమ్మిదిగంటలు అవుతోంది... "అమ్మా!" అన్న అసిరిగాడి నీరస

మైన పిలుపుకి ఉలిక్కిపడిన రత్తి ఆలోచనలకు అడ్డుకట్ట వేసింది.

సరిగ్గా ఆ క్షణంలోనే రత్తికి మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

"ఆనందబాబుగార్ని డబ్బు అడిగితే?" కానీ అంతలోనే ఆలోచించింది... తనా ముక్కూ మొగం తెలీని మనిషాయె? ఏ నమ్మకం మీద ఎనభైరూపాయలు చేతిలో పెడతారు?

అయినా ప్రయత్నం చేయడంలో తప్పులేద ని నిశ్చయానికి వచ్చింది. అవతల కొడుకు చావుబ్రతుకుల సమస్య. కడుపుతీపి అటువం టిది మరి!

ప్రక్క గుడిసెలోని రాములమ్మని బతిమా లింది! ఒక్కసారి కొడుకు దగ్గర కూర్చోమని. ఆ చీకటిలో ఆనందరావు గదికి బయల్దేరింది రత్తి, ఆశాకిరణం అనే వెలుగు సాయంతో.

భోజనం ముగించి బట్టలు మార్చుకుని బయటికి బయల్దేరబోతూ గదికి తాళం వేస్తున్న ఆనందరావు "బాబుగారూ!" అన్న మాటకు ఆ చీకట్లో వెనక్కి తిరిగి చూసాడు తాళం వేయడం ఆపి! క్షణంలో గొంతుక గుర్తుపట్టాడు, అది రత్తిగొంతు అని.

సమయం, సందర్భం బాగానే కలిసి వచ్చా యి అనుకున్నాడు ఆనందరావు. "రా! రత్తీ!" అంటూ తలుపు తీసి లోపలికి వెళ్లి లైటు వేశాడు.

పూసిన తంగేడులా రత్తి లోపలికి వచ్చింది.

తలుపులు వేసాడు ఆనందరావు. నిగ్రహిం చుకోలేకపోయాడు! ఒక్కసారిగా రత్తిని అక్కున చేర్చుకుని, పెదవుల్ని గాఢంగా చుంబించాడు. వత్తుగా ఎదురు నిలబడ్డ స్తనాల్ని మత్తుగా పల కరించాడు.

ఊహించని ఆ గాఢపరిష్వంగంలో ఉక్కిరి బిక్కిరి అయిన రత్తి ఒక్క క్షణం ఆలోచించింది.


నిజమే! బాబుగారు డబ్బు ఇచ్చేందుకు ఆలోచించరు. కానీ, అందుకు ప్రతిఫలంగా తన శరీరాన్ని బాబుగారికి అర్పించాలి. అవ తల చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కొడుకు. కొడుకు బతకాలంటే మానం పోయి నా, అభిమానం చచ్చిపోయినా ఫరవాలేదు. ఆ క్షణంలో ఇలా ఎన్నెన్నో రకాలుగా ఆలోచిం చింది రత్తి.

వెంటనే ఒక నిర్ణయానికి వచ్చిన రత్తి ఆనందరావు బాహువులనుంచి దూరంగా జరి గింది.

"బాబూ! నాకు ఎనభైరూపాయలు ఇవ్వం డి. జీతంలో తెగ్గొట్టుకుందురుగాని. అవతల నా కొడుకు చావుబతుకుల్లో ఉన్నాడు బాబూ! ఇవిగో ఈ మందులు కొని తీసుకురమ్మన్నాడు డాక్టరుబాబు! ఇవి కొనకుంటే, నా బాబు బతక దంట! నేను తిరిగి వచ్చి, మీ కోరిక తీరుత్తాను నన్ను నమ్మండి బాబుగారూ!" అంటూ చేతి లోని నలిగిన మందుల చీటీని ఆనందరావుకి చూపించింది రత్తి!

ఆ మాటలు విన్న ఆనందరావు ఒక్క క్షణం నిశ్చేష్టుడయ్యాడు. పాలపొంగులాంటి అతని కోరిక నీళ్లు చల్లినట్లుగా చల్లబడిపోయింది. రత్తి ముఖంలోకి చూశాడు ఆనందరావు. ఎందుకనో తను తప్పుచేసిన వాడిలా గిల్టీగా ఫీలయ్యాడు.

"బాబుగారూ! నా కొడుకు చిన్నతనం నుంచీ కీళ్లజబ్బుతో బాధపడుతున్నాడు. గోరు చుట్టుమీద రోకటిపోటులా చీటికీ మాటికీ వచ్చే జ్వరం ఒకటి. ఏ ముహుర్తాన పుట్టాడో ఏమో, నా జీవితంలో ఆనందం లేదు బాబుగారూ!




మీ కోరికను కాదనను. నా కొడుక్కి మందులు కొనిచ్చి వచ్చి, మీ కోరిక తీరుస్తాను!" మాట్లా డుతూండగానే ఆమె కళ్లలో నీరు చిప్పిల్లడం గమనించాడు ఆనందరావు.

ఆ క్షణంలో ఆనందరావుకి చిన్నతనంలో తాను చదువుకున్న బిడ్డకు పాలిచ్చి వస్తానని ప్రాధేయపడిన "ఆవు-పులి" కథ జ్ఞాపకం వచ్చింది!

ఆనందరావు ఆలోచనలో పడ్డాడు. తను డబ్బులిస్తే రత్తి తిరిగివచ్చి, తన కోరికను తీరు స్తుందా అని కాదు!...

తను డబ్బు విసిరి ఎందరో ఆడవాళ్లను అనుభవించాడు. వారి ఎత్తయిన వక్షోజాల వెచ్చదనంలో ఎన్నెన్నో రాత్రుళ్లు చలికాచుకు న్నాడు. అదంతా ఆనందానికి పరాకాష్ట అను కున్నాడు. కానీ ఇప్పుడు అర్థమయింది. ఆ ఎత్తయిన వక్షస్థలం మధ్య దొరికిన వెచ్చదనం నిజమైనది కాదని... అది కేవలం వాళ్ళ గుండె ల్లోని ఆవేదనల ఆవిరి అని, కన్నీటి వెచ్చదనం అనీ తెలుసుకోలేకపోయాడు. తను అనుభవిం చిన వారిలో రత్తిలాంటి కన్నీటి గాథలు వున్న అమాయకులు ఎంతమందో? ఆ క్షణంలో ఆనందరావులోని మానవత్వం మేల్కొంది.

ఇలా ఆలోచిస్తూ నిలబడ్డ ఆనందరావుకి ఒక్కక్షణం కళ్లు తిరిగినట్టయింది. ఫ్రిజ్ తెరిచి, చల్లని నీళ్లతో ముఖం కడుక్కుని కాసిని నీళ్లు త్రాగాడు.

వెంటనే బీరువా తెరిచి, రెండు వందకాగి తాలు రత్తి చేతిలో కుక్కి "వెళ్లు... మళ్లీరానక్క ర్లేదు!" అన్నాడు నిర్లిప్తంగా!

అదే క్షణంలో రత్తి గుండెల వైపు చూసిన ఆనందరావు కళ్లకి గిరిశిఖరాల్లాంటి ఎత్తయిన వక్షస్థలంతో కన్పించలేదు ఆమె! "కుచోన్నతే కుంకుమ రాగశోభిణే!" అని కీర్తింపబడే ఆది శక్తిలా కన్పించింది... నుదుట రూపాయి కాసం త బొట్టుతో! ●